1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU | APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 1  సంచిక : 333  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  బుధవారం 5 ఫిబ్రవరి 2025  పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-


## బిసి (వడ్డెర ) కాలని ఎంపిపి పాఠశాలకు వెళ్లే దారికి అడ్డంగా ప్రహారీ గోడ నిర్మాణం





షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి
ఫిబ్రవరి 04

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ భీమారం మండల మన్నె గూడెం గ్రామంలోని బిసి కాలని (వడ్డెర) కాలని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు వెళ్లే దారికి అడ్డుగా ప్రహారీ గోడ నిర్మాణం చేయడంతో కాలని వాసులు ఆందోళన వ్యక్తం చేశారు 2008 లో అప్పటి మెట్ పల్లి ఎమ్మెల్యేగా కొమిరెడ్డి రాములు ఉన్నప్పుడు ఈ కాలనిలో ప్రాథమిక పాఠశాల నిర్మించారని అప్పటి నుండి మెయిన్ రోడ్డు నుండి స్కూలుకు వెళ్లడానికి ఈ దారిని ఉపయోగిస్తున్నామని కాని ఈరోజు ఒక వ్యక్తి వచ్చి స్కూల్ కు వెళ్ళే దారి భూమి మాది అని ఇందులో నుండి ఎలాంటి రోడ్డు లేదని స్కూలు దారిలో అడ్డుగా గోడ నిర్మించాడు . స్కూలు దారిలో ఎలాంటి సిసి రోడ్డు వేయడానికి వీలు లేదని అడ్డుకున్నారు. కాలనీ వాసులంతా ఏకమై మన్నె గూడెం దమ్మన్నపేట రహదారిపై రోడ్డుకు అడ్డంగా బైఠాయించి రాస్తారోకో చేపట్టారు ఇలా స్కూల్ దారికి అడ్డంగా ప్రహారీ గోడ నిర్మాణం చేయడం అన్యాయం అని తమ నిరసనను ఆవేదనను తెలియజేశారు . గత ఇరవై ముప్పై సంవత్సరాల నుండి ఈ రోడ్డును వాడుతున్నామని ఈరోజు అతను వచ్చి ఈ భూమి నుంచి రోడ్డు లేదని తెలియడంతో కాలనీ వాసులు ఆందోళనకు గురవుతున్నామని మా పిల్లలను ఎలా స్కూలు కు పంపించాలని ఆవేదన వ్యక్తంచేశారు ఈ దారిపై స్థానిక నాయకులు ప్రభుత్వ రెవెన్యూ అధికారులు ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## రాజకీయాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో

# బీసీలకు 42 శాతం సీట్లు

- అన్ని పార్టీలూ బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాలని విజ్ఞప్తి
- 56% ఉన్న బీసీలకు తగిన గౌరవం ఇస్తాం
- కులగణన సర్వేపై సీఎం రేవంత్ రెడ్డి
- సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు వివరాలు ఇవ్వలేదు!
- బీఆర్ఎస్ నేతలు కుల గణనలో ఎందుకు పాల్గొనలేదో చెప్పాలని నిలదీత
- బీజేపీ ఎంపీ డీకే అరుణ కూడా కుల గణన సర్వేలో పాల్గొనలేదన్న ముఖ్యమంత్రి
- సర్వేలో భూముల వివరాలు చెప్పాలని అడిగితే సమాచారం ఇవ్వలేదని విమర్శ
- ఎస్సీలను కమిషన్ మూడు వర్గాలుగా విభజించిందన్న ముఖ్యమంత్రి
- 15 శాతం రిజర్వేషన్‌ను సిఫార్సు చేసిందని వెల్లడి



హైదరాబాద్

తెలంగాణలో రాజకీయంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో సామాజిక, ఆర్థిక, కుల గణనపై చర్చ సందర్భంగా ఆయన ఈ ప్రకటన చేశారు. కుల సర్వేను మొత్తం నాలుగు భాగా లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వాటిలో మొదటి మూడు భాగాలను సభలో ప్రవేశపెడుతున్నామని ఆయన పేర్కొన్నారు. నాలుగో భాగంలో పౌరుల వ్యక్తిగత సమాచారం ఉన్నందున, వ్యక్తిగత గోప్యత చట్టం ప్రకారం దానిని సభలో ప్రవేశపెట్టలేమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొన్నారని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఏ, బీ, సీ, డీ, ఈ వర్గాలుగా ఉన్న బీసీల మొత్తం జనాభా రాష్ట్రంలో 56.33 శాతంగా ఉందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఓసీలను 20 శాతానికి పైగా చూపించిందని, ప్రస్తుత కుల సర్వే ప్రకారం ఓసీల జనాభా 15 శాతంగానే ఉందని ఆయన అన్నారు. గత ప్రభుత్వ సర్వేలో బీసీలు 51 శాతంగా ఉంటే, తమ కుల సర్వేలో అది 56 శాతానికి - మిగతా3లో

# కేసీఆర్‌పై కేడర్‌లో తగ్గుతున్న విశ్వాసం?



- పబ్లిక్ మీటింగ్ పెట్టి మరీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానంటున్నారు
- మనం కొడితే మామూలుగా ఉండదని సినీ డైలాగులు చెప్పి ఫాంహౌస్‌కి వచ్చిన కేడర్తో తెగ చప్పట్లు కొట్టించుకుంటున్నారు.
- ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ముఖ్యమంత్రి ప్రజాక్షేత్రంలో కనిపించడం మానేశారు
- ఈ సారైనా సార్ మాట నిలబెట్టుకుంటారా అని పార్టీ కేడర్ తెగ చర్చించుకుంటుందంట

హైదరాబాద్

మాటల మాంత్రికుడు కేసీఆర్ మళ్లీ యాక్టివ్ అవుతానంటున్నారు. పబ్లిక్ మీటింగ్ పెట్టి మరీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానంటున్నారు. మనం కొడితే మామూలుగా ఉండదని సినీ డైలాగులు చెప్పి ఫాంహౌస్‌కి వచ్చిన కేడర్తో తెగ చప్పట్లు కొట్టించుకుంటున్నారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ముఖ్యమంత్రి ప్రజాక్షేత్రంలో కనిపించడం మానేశారు. అప్పుడప్పుడు ఆయన మాట్లాడిన వీడియోలను పార్టీ నేతలు విడుదల చేయడమే గాని.. బడ్జెట్ సమావేశాల రోజున తప్ప కేసీఆర్ బయటకొచ్చింది లేదు. అట్లాంటిదిప్పుడు నెలాఖరులో బహిరంగ సభ అంటున్నారు. ఆయన ఫాంహౌస్ స్టేట్‌మెంట్‌పై గులాబీ శ్రేణుల్లోనే నమ్మకం కనిపించడం లేదంట. ఈ సారైనా సార్ మాట నిలబెట్టుకుంటారా అని పార్టీ కేడర్ తెగ చర్చించుకుంటుందంట.మన కొడితే దెబ్బ ఎంతగట్టిగా ఉంటుందో అధికార పార్టీకి చూపిద్దాం..ఇదీ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేపదే ఇచ్చే స్టేట్‌మెంట్. ఎన్నికల్లో ఓటమి తరువాత ఆయన పెద్దగా బయటకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన దాఖలాలు లేవు. బడ్జెట్ సమావేశం రోజున మినహాయించి కనీసం - మిగతా3లో



## కులాల లెక్కల ప్రకారమే


# ప్రభుత్వ పథకాలు

- ఇంటింటి కుల సర్వే ఎన్నో ఒడిదుకులు ఎదురుకుంటూ ఈ కార్యక్రమం కొనసాగింది:
- బలహీన వర్గాలకు సంబంధించి మీరు ఇంకా న్యాయం చేయాలనుకుంటే సలహాలు సూచనలు చెప్పండి.
- బలహీన వర్గాల శాఖ మంత్రిగా వాటన్నిటిని బలహీన వర్గాల అభివృద్ధికి తీసుకుపోతాం
- ప్రతిదీ రాజకీయం చేసినట్టు బలహీన వర్గాల ఆకాంక్షలను రాజకీయం చేయకండి
- తెలంగాణ అన్ని జిల్లాల్లో స్వేచ్ఛగా తమ ఆకాంక్ష ముందుకు తీసుకుపోవాలి

## పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయం



- గతంలో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలు చేరేవి
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
- లోక్ సభలో ప్రధాని మోదీ స్పీచ్
- రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని వెల్లడి
- గత ప్రభుత్వాలపై విమర్శనాస్త్రాలు
- గత పదేళ్ల కాలంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చాం



## రాహుల్ చైనా వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ నిప్పులు

- "జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో రాహుల్ గాంధీ బాధ్యతారహిత వ్యాఖ్యలకు పాల్పడడం విచారకరం
- భారత భూభాగం ఏదైనా చైనా చేతుల్లోకి వెళ్లిందంటే అది అక్సాయ్ చిన్‌లోని 38,000 చదరపు కిలోమీటర్ల భూభాగం మాత్రమే.

# అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకు



- తీన్మార్ మల్లన్న పరిధి దాటి మాట్లాడితే క్రమ శిక్షణ చర్యలు ఉంటాయి
- బీసీ కులగణనతో రాహుల్ గాంధీ ఆశయం నెరవేరింది
- దేశంలో ఫస్ట్ టైం కులగణనను తెలంగాణ ప్రభుత్వం చేపట్టి పూర్తి చేసింది
- టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్

అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్ కు ప్రతిపక్ష హోదా ఎందుకని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం అసంబలి మెడియా పాయింట్ లో మాట్లాడుతూ కీలక సమావేశాలకు అసెంబ్లీకి రాకపోతే కేసిఆర్ కు ప్రతిపక్ష నేత హోదా ఎందుకు ?- మండలి కౌన్సిల్ నుంచి బిఆర్ఎస్ నేతల వాకౌట్ తో బీసీల పట్ల చిత్త శుద్ధి ఏంటో తేలిపోయిందని విమర్శించారు. బీసీ కులగణన సర్వే చారిత్రాత్మకం - బీసీ కులగణనతో రాహుల్ గాంధీ ఆశయం నెరవేరింది- దేశంలో ఫస్ట్ టైం కులగణనను తెలంగాణ ప్రభుత్వం చేపట్టి పూర్తి చేసిందన్నారు. తెలంగాణ చరిత్రలో సరికొత్త అధ్యాయం కుల గణన సర్వేఅని తెలంగాణలో బీసీలు 50 శాతం పైగా ఉన్నారని కుల సర్వేతో వెలుగులోకి వచ్చిందన్నారుబిఆర్ఎస్ పార్టీకి బీసీని పార్టీ అధ్యక్షుడిగా నియమించే సత్తా ఉందా?- బీసీ కుల గణన పై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను పార్టీ పరిశీలిస్తుంది- తీన్మార్ మల్లన్న పరిధి దాటి మాట్లాడితే క్రమ శిక్షణ చర్యలు ఉంటాయి - కాంగ్రెస్ పార్టీ మాటకి కట్టుబడి కుల గణన సర్వేను పూర్తి చేసింది- బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదన్నారు. స్థానిక, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బిఆర్ఎస్ - మిగతా3లో

# పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయం

**న్యూఢిల్లీ:** రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి పద్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్టాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలని చెప్పారు. "మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శాతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్ర్యం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచింది" అని మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని అన్నారు. పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయమనిచెప్పారు. వికసిత్ భారత్ సాధనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, ఈ క్రమంలో మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉందని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గత యూపీఏ పాలనపై విమర్శనాస్త్రాలు సంధించారు. "గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అంటూ నినాదాలు మాత్రమే ఇచ్చాయి. మేం గత పదేళ్ల కాలంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చాం. కొందరు నేతలు బంగ్లాలు కట్టుకోవడంపై దృష్టి సారించారు. మేం ప్రతి ఇంటికీ మంచి నీరు అందించడంపై దృష్టి సారించాం. దేశంలో పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించాం.



కొందరు నేతలు కేవలం పేదలతో ఫొటోలు దిగేందుకే ఉత్సాహం చూపిస్తుంటారు... పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతుంటే అదే నేతలు విసుగ్గా ముఖం పెడతారు. అప్పట్లో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలే చేరుతున్నాయని ఓ ప్రధాని వాపోయారు. గతంలో ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఒకే ప్రభుత్వం ఉన్నప్పటికీ అదే పరిస్థితి! కానీ ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి చేరుతోంది. నగదు బదిలీ (డీబీటీ) ద్వారా నేరుగా ప్రజలకే సొమ్ము చేరుతోంది. ప్రజల సొమ్ము ప్రజల చేతికే అనేది మా నినాదం. డిజిటల్ టెక్నాలజీ ద్వారా పారదర్శకత పెంచాం. 10 కోట్ల నకిలీ బ్యాంకు ఖాతాలను గుర్తించి తొలగించాం. చమురులో ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో లక్షల కోట్ల అవినీతి అంటూ రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు లేవు. కొందరు శీష్ మహల్ నిర్మాణం కోసం అవినీతికి పాల్పడతారు. ఎన్డీయే ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించింది. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడం వల్ల ప్రజలు లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన ఔషధి కేంద్రాల ఏర్పాటు వల్ల రోగులకు ఎంతో మేలు జరిగింది. ప్రజలకు రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇచ్చాం. మేం అధికారంలోకి రాకముందు ఎల్‌ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది... మేం వచ్చాక ఎల్‌ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. ఎల్‌ఈడీ బల్బులను ప్రభుత్వం పంపిణీ చేయడం ద్వారా ప్రజలకు రూ.20 వేల కోట్లు ఆదా అయ్యాయి. గతంలో న్యూస్ పేపర్ల చూస్తే అవినీతి వార్తలు ఉండేవి... మా హయంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించడంలేదు. ప్రజల డబ్బును దేశాభివృద్ధికి వినియోగిస్తున్నాం. వరల్డ్ గేమింగ్ క్యాపిటల్ గా భారత్ రూపుదిద్దుకుంటోంది. మా పాలన బాగుండడం వల్లే మళ్లీ మళ్లీ గెలుస్తున్నాం. హర్యానాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం... మహారాష్ట్రలోనూ అధికారం నిలబెట్టుకున్నాం" అని మోదీ వివరించారు.

### తప్పుడు హామీలివ్వం...


'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా 25 లక్షల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. అంకితభావంతో పథకాలు అమలు చేసినప్పుడే ఇలాంటి మార్పు సంభవమని అన్నారు. పేదల గురించి ఉత్తుత్తి హామీలు తాము ఇవ్వమని, అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్నారు. పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి సవాళ్లను అవగాహన చేసుకుని, వాటిని అధిగమించేలా చేసేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు.

### రాహుల్, కేజ్రీకి కౌంటర్

ప్రధాని తన ప్రసంగంలో రాహుల్ గాంధీ, కేజ్రీవాల్‌పై పరోక్ష విమర్శలు గుప్పించారు. రాష్ట్రపతి ప్రసంగం బోరింగ్‌గా ఉందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పరోక్షను ప్రస్తావిస్తూ, పేదల గుడిసెల్లో ఫోటో సెషన్లతో సరదాగా గడిపేవారికి పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతూ చేసే ప్రసంగాలు బోర్‌గానే ఉంటాయని అన్నారు. కొందరు నాయకులు విలాసవంతమైన షవర్లు కోరుకుంటారని, తమ ప్రభుత్వం మాత్రం ప్రతి ఇంటికి నీళ్లు ఇవ్వడంపై దృష్టిసారిస్తుందని కేజ్రీవాల్ విలాసవంతమైన శీష్ మహల్ (అద్దాల మేడ)పై పరోక్ష విమర్శలు గుప్పించారు. ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామలకు 16 పైసలే చేరుతోందని గతంలో ఒక ప్రధాని వాపోయారని, ఢిల్లీ నుంచి గల్లీ వరకూ అప్పట్లో అదే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. అయితే ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి అందుతోందని, నగదు బదిలీతో నేరుగా ప్రజలకే సొమ్ము అందుతోందని వివరించారు.

# కొరడా ఝూళిపిస్తున్న ట్రంప్

**న్యూయార్క్ :** ట్రంప్ కెనడా, మెక్సికో, చైనా దేశాలపై అదనపు సుంకాల కొరడాను ఝుళిపిస్తున్నారు. అధికారంలోకి వస్తే అక్రమ వలసలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా అడ్డుకుంటానని చెప్పినట్టుగానే.. ట్రంప్ ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. కెనడా, మెక్సికో దేశాల నుంచి చేసుకుంటున్న దిగుమతులపై 25% సుంకం విధిస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు.. ఓ మత్తు పదార్థం తయారీకి అవసరమైన మూడి పదార్థాన్ని చైనా సరఫరా చేస్తోందని ఆరోపిస్తూ.. ఆ దిగుమతులపై 10 శాతం మేర అదనపు సుంకం విధిస్తూ ట్రంప్ ఉత్తర్వులు జారీ చేశారు. కెనడా నుంచి దిగుమతి చేసుకునే చమురు, సహజవాయువు వంటి ఇంధన వనరులపై మాత్రం 10 శాతం సుంకం విధిస్తున్నట్టు ట్రంప్ నిర్ణయం తీసుకోవడం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ సుంకాలు విధించడానికి అనువుగా అమెరికాలో ఆర్థిక అత్యయిక పరిస్థితి ని ట్రంప్ ప్రకటించడం విశేషం. నిషేధిత మాదకద్రవ్యాలు అమెరికాలోకి రావడం.. వాటిని ప్రజలు వినియోగించడం వల్ల ఆరోగ్య సంక్షోభం ఏర్పడుతోందని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కృత్రిమ మత్తు పదార్థాల ను అక్రమంగా తరలిస్తున్న నేరగాళ్లకు, వాటి ముఠాలను చైనా అడుకోవడం లేదని ట్రంప్ మండిపడుతున్నారు. అందువల్లే



ఆయన వైట్ హౌస్ ద్వారా ఒక ప్రకటన విడుదల చేయించారు. ఇక మెక్సికోలో మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేసే ముఠాలకు ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయని ట్రంప్ ఆరోపించడం విశేషం. మాదకద్రవ్యాల తయారీ, ముఠాలకు మెక్సికో ప్రభుత్వం సహకరిస్తుందని ట్రంప్ మండిపడుతున్నారు. అవన్నీ కూడా అమెరికాకు చేరుతున్నాయని.. మాదకద్రవ్యాలను అధికంగా తీసుకోవడం వల్ల అమెరికన్లు చనిపోతున్నారని ట్రంప్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందువల్లే ఈ నిర్ణయం తీసుకున్నానని ట్రంప్ తన వైట్ హౌస్ ద్వారా ప్రకటించారు.మరోవైపు తనపై విధించిన సుంకాలపై మెక్సికో, చైనా కూడా ఘాటుగానే స్పందించాయి. అమెరికాపై ప్రతికార చర్యలు ఉంటాయని ప్రకటించాయి. తాము అమెరికా నుంచి దిగుమతి చేసుకునే 155 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై 25 శాతం సుంకాన్ని చూపిస్తామని కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో ప్రకటించారు.. 30 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై వెంటనే.. మరో 125 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై 21 రోజుల తర్వాత సుంకాలు విధిస్తామని వెల్లడించారు.. ఈ లోగానే కెనడా కంపెనీలు ఉత్పత్తుల తయారీకి ప్రత్యామ్నాయాలను చూసుకోవాలని అన్నారు. ఇక మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా తమ దేశ ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా ఇతర మార్గాలు కూడా వెతుక్కోవాలని.. ప్లాన్ బి అమలు చేయాలని అధికారులకు సూచించారు.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ఆరోపణలపై ఆమె మండిపడ్డారు. ప్రభుత్వానికి.. మాదకద్రవ్యాలను రవాణా చేసే ముఠాలతో ఎటువంటి సంబంధం లేదని ఆమె పేర్కొన్నారు.. ఇక అమెరికా తమపై విధించిన పది శాతం ఆదనపు సుంకాలను ప్రపంచ ఆరోగ్య సంస్థలో సవాల్ చేస్తామని చైనా హెచ్చరించింది. ట్రంప్ తీసుకొని నిర్ణయం డబ్ల్యూటీవో నిబంధనలను వ్యతిరేకించడమేనని మండిపడింది..

## అంగరంగ వైభవంగా రాష్ట్ర మంత్రి

# తుమ్మల తనయుడు యుగంధర్ జన్మదిన వేడుకల





- కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు అన్నదానం.
- ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు
- రాజకీయాలలో తండ్రిని మించిన తనయుడిగా గుర్తింపు రావాలని కోరిన పసుమర్తి చందర్ రావు

**షణ్ముఖ వెలుగు కోదాడ ప్రతినిధి ఫిబ్రవరి 04 :**ఖమ్మం జిల్లా కల్లూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు యుగంధర్ పుట్టినరోజు సందర్భంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు భోజన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కాలేజీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పసుమర్తి చందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పసుమర్తి చందర్ రావు మాట్లాడుతూ .. డాక్టర్ యుగంధర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, రైతు కుటుంబం నుంచి వచ్చిన తుమ్మల నాగేశ్వర రావు కంటే మంచి గుర్తింపు తెచ్చుకోవాలని, యుగంధర్ ముందు ముందు రాబోయే రాజకీయాల్లో మంచి నాయకునిగా ఎదగాలని, తండ్రిని మించిన తనయుడు గా గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. అనంతరం మండల కాంగ్రెస్ కార్యకర్తలు, మండల నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీమతి భాగం నీరజ ప్రభాకర్ చౌదరి సమక్షంలో పుట్టినరోజు కేకును కట్ చేసి కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధ్యాయులకు మిఠాయిలు పంచిపెట్టారు. మండల కాంగ్రెస్ నాయకులు యుగంధర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీమతి భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మండల



యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శ్రీనివాసరావు- వెంకటేశ్వర్లు, పెద్ద బోయిన శ్రీను, ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్ చౌదరి, ధారా రంగ, మట్ట రామకృష్ణ , నోటి కృష్ణారెడ్డి, బాల, యాస శ్రీకాంత్ , మిమిక్రీ కిషోర్, కనకపుడి జయరాజు, కుంచాల గురవయ్య , యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.


## మాది ముగ్గురు సభ్యుల వ్యవస్థ

### ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చేసిన ఆరోపణలను తిప్పికొట్టిన ఇసి




**న్యూఢిల్లీ :** ఎన్నికల కమిషన్ (ఇసి)ని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) రాజీవ్ కుమార్ నడుపుతున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చేసిన ఆరోపణలను ఇసి మంగళవారం తిప్పికొట్టింది. తమది ముగ్గురు సభ్యుల సంస్థ అని ఇసి సుస్పష్టం చేసింది. ఢిల్లీ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్‌ను అపఖ్యాతి పాలుజేయడానికి ఆప్ 'పదే పదే ఉద్దేశపూర్వకంగా పాల్పడుతున్న ఒత్తిడి ఎత్తుగడలను' తాము ఉమ్మడిగా గమనించామని ఇసి తెలియజేసింది. ఇసి ఏక సభ్య సంస్థ అనే అభిప్రాయాన్ని సృష్టిస్తున్నారని కమిషన్ విమర్శించింది. 'రాజ్యాంగబద్ధమైన సంయమనం పాటించాలని తాము నిర్ణయించుకున్నామని, అటువంటి విమర్శలను తెలివిగా దిగమింగుకుంటున్నామని, అటువంటి నిందారోపణలకు ప్రభావితం కారాదని నిర్ణయించుకున్నామని ఇసి 'ఎక్స్'లో ఒక పోస్ట్‌లో తెలిపింది. బిజెపి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనను ఇసి అలక్ష్యం చేస్తోందని ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ సహా పార్టీ అగ్ర నాయకులు ఆరోపించారు.రిటైర్‌మెంట్ అనంతర బాధ్యత స్వీకారం ఉద్దేశంతో రాజీవ్ కుమార్ బిజెపిపై చర్య తీసుకోవడం లేదని కేజ్రీవాల్ ఆరోపించారు. రాజీవ్ కుమార్ 65వ ఏట ప్రవేశించిన మీదట ఈ నెల 18న పదవీ విరమణ చేయనున్నారు. జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఇతర ఎన్నికల కమిషనర్లు.'ఇసిఐ ఏక సభ్య సంస్థ అన్నట్లుగా ఢిల్లీ ఎన్నికల్లో ఇసిఐని అపఖ్యాతి పాలుజేయడానికి పదే పదే పాల్పడుతున్న ఒత్తిడి ఎత్తుగడలను ముగ్గురు సభ్యుల కమిషన్ ఉమ్మడిగా గమనించింది, అటువంటి విమర్శలను తెలివిగా దిగమింగుకుంటూ రాజ్యాంగబద్ధమైన సంయమనం పాటించాలని, అటువంటి నిందారోపణలకు ప్రభావితం కారాదని నిర్ణయించుకున్నాం' అని ఎన్నికల కమిషన్ తన 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేసింది. కమిషన్ ఈ విధంగా స్పందించడం అరుదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బుధవారం జరగనున్నాయి. ఆప్ అధికారం నిలబెట్టుకోవాలని ఆశిస్తుండగా, తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి వాంఛిస్తోంది.

## రాహుల్ చైనా వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ నిప్పులు



**న్యూఢిల్లీ:** భారత్–చైనా సరిహద్దు పరిస్థితిపై ఆర్మీ చీఫ్ చేసిన ప్రకటనపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడంపై కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిప్పులు చెరిగారు. రాహుల్ పార్లమెంటు ప్రసంగంలో తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. ఇరువైపులా ట్రెడిషనల్ పెట్రోలింగ్ డిస్టబెన్స్‌పైనే ఆర్మీ చీఫ్ చెప్పారని, ఆయన చెప్పని మాటలు చెప్పినట్టుగా రాహుల్ మాట్లాడటం సరికాదని అన్నారు. "జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో రాహుల్ గాంధీ బాధ్యతారహిత వ్యాఖ్యలకు పాల్పడడం విచారకరం. భారత భూభాగం ఏదైనా చైనా చేతుల్లోకి వెళ్లిందంటే అది ఆక్సాయ్ చిన్‌లోని 38,000 చదరపు కిలోమీటర్ల భూభాగం మాత్రమే. 1962 యుద్ధం తరువాత ఇది జరిగింది. 1963లో పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా చైనాకు 5,180 చదరపు కిలోమీటర్ల భూమిని ధారాదత్తం చేసింది. చరిత్రపై రాహుల్ అవగాహన పెంచుకోవాలి" అని రాజ్‌నాథ్ సింగ్ సోషల్‌మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగంపై సోమవారంనాడు జరిగిన చర్చలో పాల్గొంటూ, 'మేక్ ఇన్ ఇండియా'లో భారత్ విఫలమైందని, ఆ కారణంగానే చైనా దేశంలో తిష్టవేసుకు కూచుందని ఆరోపించారు. చైనాబలగాలు మన భూభాగంలోనే ఉన్నాయనే విషయాన్ని ప్రధాని మోదీ ఖండించారని, దీనిపై ఆర్మీ చీఫ్ మాత్రం వాస్తవం మాట్లాడారని అన్నారు. చైనా బలగాలు మన భూభాగంలోనే ఉన్నాయని ఆర్మీ చీఫ్ చెప్పినట్టు రాహుల్ పేర్కొన్నారు. తయారీ రంగంలో భారత్ వెనుకబడటం వల్ల చైనా వస్తువులు దేశంలోకి వస్తున్నాయని అన్నారు. ఉత్పత్తిరంగంపై భారత్ పూర్తి స్థాయి దృష్టిసారించాలని పేర్కొన్నారు.

## రూపాయికి ఏమైంది



**ముంబై :** అమెరికన్ డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి చారిత్రాత్మక క్షీణతను చవి చూసింది, మొదటిసారిగా రూ. 87 స్థాయికి పైగా పతనమైంది. కరెన్సీ మార్కెట్ ప్రారంభంలో, డాలర్‌తో రూపాయి 42 పైసల పతనంతో 87.06 వద్ద ప్రారంభమైంది. ట్రేడింగ్ ప్రారంభమైన 10 నిమిషాల్లోనే ఆ నష్టం 55 పైసలకు చేరింది. ఈ భారీ పతనం కారణంగా, యూఎస్ డాలర్‌తో భారత రూపాయి మారకం విలువ రూ. 87.16 కు పడిపోయింది. రూపాయి పతనానికి కారణం డాలర్ ఇండెక్స్ బలపడడం. ఇది, డాలర్‌తో ట్రేడ్ చేసే కరెన్సీలపై ప్రభావం చూపించింది. అమెరికా విధించిన సుంకాలు డాలర్ ఆకర్షణను పెంచాయి, ఫలితంగా దీనికి వ్యతిరేకంగా పని చేసే అన్ని కరెన్సీలలో క్షీణత కనిపించింది. ముఖ్యంగా, వర్ధమాన దేశాలకు అమెరికా నుంచి వస్తున్న సంకేతాలు, భారత కరెన్సీ రూపాయిని బలహీనపరిచేలా పని చేస్తున్నాయి. కరెన్సీ మార్కెట్ ప్రారంభ ట్రేడింగ్‌లో కనిపించిన బలహీనత జూ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువను 87.16 కనిష్ట స్థాయి వద్దకు పడిదోసింది. ఈ పతనం ఇంకా కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. రూపాయి పతనం వల్ల భారతీయ ఎగుమతి కంపెనీలు, ముఖ్యంగా ఐటీ కంపెనీలపై సానుకూల ప్రభావం పడుతోంది, విప్రో షేర్లు లాభపడుతున్నట్లు కనిపిస్తోంది. ఐటీ కంపెనీలకు డాలర్లలో ఆదాయం వస్తుంది కాబట్టి, డాలర్ బలం ప్రభావంతో మన దేశంలోని ఐటీ కంపెనీల ఆదాయం రూపాయలలో చూస్తే పెరుగుతుంది.భారతీయ స్టాక్ మార్కెట్ ఈ రోజు బ్యాడ్ స్టార్టింగ్ చూసింది. ప్రధాన సూచీలు ఖాఇ సెన్సెక్స్ ఒ ఔాఇ నిఫ్టీ భారీ క్షీణతతో ప్రారంభమయ్యాయి. బీఎస్ఇ సెన్సెక్స్ 442.02 పాయింట్లు లేదా 0.57 శాతం పతనంతో 77,063 వద్ద ప్రారంభమైంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 162.80 పాయింట్లు లేదా 0.69 శాతం క్షీణతతో 23,319 స్థాయి వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. తొలి సెషన్‌లో ఈ నష్టాలు మరింత పెరిగాయి. ఉదయం 10.37 గంటల సమయానికి బీఎస్ఇ సెన్సెక్స్ 561.40 పాయింట్లు లేదా 0.72 శాతం జారిపోయి 76,944.56 వద్ద ఉంది.ప్రారంభమైంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 209.20 పాయింట్లు లేదా 0.89 శాతం క్షీణించి 23,272.95 వద్ద ట్రేడయింది.

# సింగాపూర్ కిట్స్ లో క్యాంపస్ ప్లేస్మెంట్స్

**ఉద్యోగాలకు ఎంపికైన 116 మంది విద్యార్థులు**

**ఎంపికైన విద్యార్థులకు అభినందనలు**



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 04** హుజురాబాద్ మండలం సింగాపురం లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం (ఫైనల్ ఇయర్) చదువుతున్న వివిధ బ్రాంచ్ లకు చెందిన 116 మంది విద్యార్థులు ఇటీవల జరిగిన క్యాంపస్ ప్లేస్ మెంట్ లకు ఎంపికయ్యారు. ప్రసిద్ధ డెల్ఫీ - టీవీఎస్ టెక్నాలజీస్ సంస్థ కళాశాలలో పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించి 116 మంది విద్యార్థులకు ఉద్యోగాలకు ఎంపిక చేసుకుంది. క్యాంపస్ ప్లేస్ మెంట్స్ లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కిట్స్ సెక్రెటరీ, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, డైరెక్టర్ డా. కందుకూరి శంకర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంద్రనీల్ వొడితల, ప్రిన్సిపాల్ డా. కె ఈశ్వరయ్య, రిజిస్ట్రార్ డా. వి. రాజేశ్వర్ రావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ అధికారిణి కె. విజయలక్ష్మి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించారు. కిట్స్ డైరెక్టర్ డా. కందుకూరి శంకర్ కిట్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు 116 మందికి క్యాంపస్ ప్లేస్ మెంట్స్ రావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా. కందుకూరి శంకర్ హర్షం వ్యక్తం చేసారు. మంగళవారం అయన విలేకరులతో మాట్లాడుతూ. .విద్యార్థులు అకాడమిక్ పరంగా మంచి మార్కులతో పాటు, బ్రాంచ్ కు సంబంధిచిన అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రస్తుతం మార్కెట్లో ఎక్కువగా నడుస్తున్న, పేరున్న అప్లికేషన్ లపై పట్టు, నైపుణ్యం కలిగి ఉండాలని సూచించారు. నైపుణ్యం కలిగిఉన్న అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు పలు కంపెనీలు, సంస్థలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. విద్యార్థులు విలువైన సమయాన్ని వృధా చేయకుండా.. ఇటు అకాడమిక్ లో ఉన్న సబ్జెక్టులతో పాటు ఉద్యోగాలు పొందేందుకు కావాల్సిన నైపుణ్యం కూడా పెంచుకోవాలని కోరారు.

## హుజురాబాద్ లో నిరుపయోగంగా ఉన్న
# డబుల్ బెడ్ రూం లను పరిశీలించిన వొడితల ప్రణవ్ బాబు










- పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కూడా ఏందుకు పంచలేదు?
- ప్రజాధనాన్ని బిఆర్ఎస్ దుర్వినియోగం చేసింది.
- కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం
- ఎంపీగా బండి సంజయ్ హుజురాబాద్ కు నిధులు తేవడంలో విఫలం
- జమ్మికుంట,ఉప్పల్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి సహకరించాలి

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 04** హుజురాబాద్ పట్టణంలోని 2వ వార్డు గణేష్ నగర్ లో గల డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తైన డబుల్ బెడ్ రూమ్ లను గుంటలేని అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు డబుల్ తోపాటు ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. వందల కోట్లు ఖర్చు చేసి కట్టిన ఇళ్ళు నిరుపయోగంగా మిగిల్చారని,ప్రజాధనాన్ని బిఆర్ఎస్ దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో కూడా కౌశిక్ రెడ్డి పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇళ్ల రిపేర్ల గురించి త్వరలోనే గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కు సమస్యను వివరించి నిధులు తేవడానికి కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం కేంద్ర ప్రభుత్వం,ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారనీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. కరీంనగర్ ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటు అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ లో నిధులు తేవడంలో విఫలమయ్యారని,రాష్ట్రం నుండి ఎనమిది మంది ఎంపిలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్రానికి రావాల్సిన నిధులు తేలేదని అన్నారు.

హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధికి పదేళ్లుగా సహకరించలేదని, కమలా పూర్ మండల పరిధిలోని ఉప్పల్ రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి కి ఈ బడ్జెట్ లో కూడా మొండి చెయ్యి చూపించారని,ప్రజల అవసరాలను తీర్చుడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. గతంలో 2009 లో ఎంపీగా పొన్నం ప్రభాకర్ చేసిన అభివృద్ధి పనులే ఇప్పటికీ సాక్ష్యాలుగా ఉన్నాయని అన్నారు. మరోవైపు గతంలో హుజురాబాద్ నుండి ప్రాతినిధ్యం వహించిన ఈటెల కూడా ఉప్పల్ రైల్వే పనులకు సహకరించకపోవడం అన్యాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా చర్చి నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**ఆర్డీవో కు ఫిర్యాదు చేసిన గ్రామస్థులు**



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి ఫిబ్రవరి 04:** నర్సంపేట మండలం దాసర పల్లి లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా చర్చి నిర్మాణం చేపడుతున్న చర్చి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దాసరిపల్లి గ్రామస్థులు నర్సంపేట ఆర్డీవో ఉమా రాణి ఎమ్మార్వో రాజేష్ లకు వినతిపత్రం అందజేశారు. నర్సంపేట మండలం దాసరిపల్లి గ్రామం శివారులో పోచమ్మ గుడి సమీపంలో కమ్మపల్లి గ్రామ ఎస్సి కులస్థులు కొంతమంది చర్చి నిర్మాణాన్ని గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్నారు. ఈ విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శి చర్చి నిర్మాణం ఆపాలని నోటీసులు అందజేశారు. అయినప్పటికి చర్చి నిర్మాణం చేపట్టడంతో దాసరిపల్లి గ్రామస్థులు నర్సంపేట ఆర్డీవో , ఎమ్మార్వో ఫిర్యాదు చేయడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. అక్రమంగా చర్చి నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, గ్రామస్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరిపల్లి గ్రామస్తులు దాసరి రాజిరెడ్డి తోటకూరి ఐలయ్య యాదవ్ , వల్లాల శేఖరయ్య తుమ్మ నాగయ్య కొక్కరకొండ బీరప్ప గంధం రవి ముద్ద రాజేందర్ యాదవ్ పల్లాల కరుణాకర్ మెరుగు రవీందర్ యాదవ్ సంకటి గణపతి రెడ్డి ముద్దం రవి యాదవ్ వంగ రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు మండల ఎమ్మార్పీఎస్
# నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 04 :** పెబ్బేరు మండల కేంద్రంలోని పీజెపి క్యాంపు ప్రాంగణంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పెబ్బేరు మండల ఇంచార్జీ మంద నరసింహ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో పెబ్బేరు మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా ఎద్దుల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా గుడిసె వేణు.ఉపాధ్యక్షులుగా గంధం శివకుమార్ .ప్రచార కార్యదర్శిగా గంధం అరుణ్ లను ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన ఎద్దుల వెంకటేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పదవి ఇచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు పనిచేస్తా అన్నారు. మాదిగ సోదరుల కష్టనష్టాల్లో పాల్గొని వారికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలపల్లి మన్నెం,మొగులన్న, పెద్దింటి సంజీవ్ కుమార్,ఎద్దుల రాము తదితరులు పాల్గొన్నారు

## ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ను కలిసిన బారాస పార్టీ నాయకులు



**షణ్ముఖ వెలుగు హైదరాబాద్ సర్కిల్ ప్రతినిధి ఫిబ్రవరి 04:** ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్టాత్మక ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన జనగామ నియోజకవర్గ తాజా మాజీ ఎంపిటిసి గదరాజు యాదగిరి మరియు బిఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గదరాజు చందు లు కలిసి శుభాకాంక్షలను తెలియజేశారు . ఈ కార్యక్రమంలో భారాస పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ పోలీసుల కస్టడీలో మల్లంపేట విల్లా ల గుర్రం విజయలక్ష్మి



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 04:** పలు ఆర్థిక నేరాలకు పాల్పడిన శ్రీ లక్ష్మి శ్రీనివాస నిర్మాణ సంస్థ ఎండి గుర్రం విజయలక్ష్మి మేడ్చల్ కోర్టులో శిక్షను అనుభవిస్తుంది. ఆమెను విచారణ నిమిత్తం దుండిగల్ పోలీసులు న్యాయ స్థానంలో ఐదు రోజుల కస్టడీ కోరగా వాదోపవాదాలు విన్న న్యాయస్థానం ఒక్క రోజు కస్టడీలోకి అనుమతి ఇచ్చినట్లు సమాచారం. మధ్యాహ్నం 12.30 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు విచారణ అనంతరం సాయంత్రం కోర్టులో హాజరు పరుచనున్నారు. ఒక్క రోజులో న్యాయ విచారణ జరిగే అవకాశం లేకపోవడంతో మరో ఐదు రోజులు దుండిగల్ పోలీసులు కస్టడీ కోరే అవకాశం ఉంది.

## తన కూతురు వివాహానికి మాజీ సిఎం కేసిఆర్ ను ఆహ్వానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**షణ్ముఖ వెలుగు కాప్రా ప్రతినిధి ఫిబ్రవరి 04:** ఎర్రవెల్లి లోని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను ఆయన నివాసంలో కుటుంబ సమేతంగా మర్యాద పూర్వకంగా కలిసి ఈ నెల 15 వ తేదీన జరుగు తన కూతురు వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

## తెలంగాణ శాసనసభ బిఆర్ఎస్ పార్టీ విప్ గా ఎమ్మెల్యే కెపి వివేకానంద్




**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 04 :**తెలంగాణ శాసనసభలో బిఆర్ఎస్ పార్టీ విప్ గా తనను ప్రకటించిన సందర్భంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, "నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత కేసీఆర్ కి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ బాధ్యతను పూర్తి నిబద్ధతతో, పార్టీ ఆదేశాలను పాటిస్తూ, శాసన సభలో పార్టీ ప్రతిష్టను మరింత పెంచేలా పని చేస్తానని పేర్కొన్నారు. అలాగే, పార్టీ నాయకత్వం తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని, పార్టీ అభివృద్ధికి, ప్రజల ఆకాంక్షల నెరవేర్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఒత్తిడిని దూరం చేసేలా టెలిమానస్ సేవలు: సైకియాట్రీస్టు డాక్టర్ ప్రహసిత్




**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 04:** హనుమకొండ జిల్లా కమలా పూర్ మండల కేంద్రంలోని ఎంజెపిటిబిసి జూనియర్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసత్ మాట్లాడుతూ విద్యార్థులు భయపడుతూ చదివితే చదివిన విషయాలను మరిచిపోయే ప్రమాదం ఉందని భయం లేకుండా పరీక్షలు రాయాలని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు టెలి మానస్ 14416 కు కాల్ చేసి మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవచ్చని అన్నారు. అలాగే పరీక్షల సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల యొక్క మానసిక పరిస్థితి ఎలా ఉందో గమనించాలని సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని పిల్లలను ఇతర పిల్లలతో పోల్చకుండా వారికి ఏమైనా సమస్య వచ్చినట్టు తెలిస్తే మేమున్నామని భరోసా ఇవ్వాలని సూచించారు. అలాగే డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే ప్రతినెల మొదటి మంగళవారం కమలా పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్ అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కవితా రెడ్డి, లెక్చరర్స్ సోషల్ వర్కర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రథ సప్తమి సందర్భంగా సూర్య వాహనంపై రంగనాథ స్వామి



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి ఫిబ్రవరి 04:** శ్రీరంగాపురం మండల కేంద్రంలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో మంగళవారం రోజు రథసప్తమి సందర్భంగా సూర్య వాహనంపై ఊరేగింపు చేయడం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు విష్ణు నారాయణాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా అర్చకులు రంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాడవీధుల్లో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సురేషాచార్యులు, గోవిందాచార్యులు, కన్నయాచార్యులు, ఆలయ సిబ్బంది మహేష్, శేఖర్ ,రంగస్వామి, గోపాల్, కృష్ణయ్య మరియు మత్స్యకారులు భక్తులు పాల్గొన్నారు.

## టియూడబ్ల్యూజే హెచ్ 143 మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 04:** ఈ నెల 9 వ తేదిన నిర్వహించే టియూడబ్ల్యూజే హెచ్ 143 మహాసభ పోస్టర్ ను టియూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, ఎలాక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి అంజు గౌడ్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ లతో పాటు మల్లాపూర్ మండల యూనియన్ నాయకులతో కలిసి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం ఈ నెల 9న వేములవాడలో జరిగే మహాసభకు అత్యధికంగా జర్నలిస్టులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రమేశ్, జిల్లా సెక్రటరీ కనుక సంజీవ్, సీనియర్ పాత్రికేయులు తోకల పవన్, కార్యవర్గ సభ్యులు పెంబి మహేశ్, మోర సతీష్, కొంపల్లి రాకేష్ తదితరులు పాల్గోన్నారు.


## ఆలేరు ఎబివిపి శాఖ ఆధ్వర్యంలో ఆలేరు లో కబడ్డీ వాలీబాల్ పోటీలు





**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 04:** స్వామి వివేకానంద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఎబివిపి ఆలేరు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఇంటర్ విద్యార్థులకు కబడ్డీ వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎబివిపి ఉమ్మడి జిల్లా కన్వీనర్ సుర్వి మణికంఠ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలని అన్నారు. డ్రగ్స్ బెట్టింగ్ యాప్స్ కు దూరంగా ఉండాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి యాదాద్రి జిల్లా కన్వీనర్ దీపిక యాదాద్రి భువనగిరి జిల్లా ఖేల్ కన్వీనర్ నగర కార్యదర్శి దీపక్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరవింద్ బల్ల హరీష్ యోగేంధర్ మన్విత్ శ్రావణ్ పూర్వ కార్యకర్తలు భాస్కర్ ఆనంద్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో ఉమ్మడి మేడిపల్లి మండలానికి 2 కోట్ల 44 లక్షల సిఆర్ఆర్ (ఎస్సిపీ) నిధులు మంజూరు



షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 04: వేములవాడ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మేడిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో 1 కోటి 29 లక్షలు భీమారం మండలంలోని పలు గ్రామాల్లో 1 కోటి 15 లక్షల నూతన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క చొరవతో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో ఉమ్మడి మేడిపల్లి మండల పరిధిలో 2 కోట్ల 44 లక్షలు సిఆర్ఆర్ (ఎస్సిపీ) నిధులు మంజూరు అయ్యాయి . సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి ఈ నిధులు మంజూరు చేయడం పట్ల ఉమ్మడి మేడిపల్లి మండలం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల 4 నెలల పెండింగ్ జీతాలు ఇప్పించండి.





- జీతాలు ఇవ్వకుంటే సమ్మెకు పోతాము
- డి.ఎం.ఈ నాగేందర్ కుమార్ కు హైదరాబాద్ లో పెండింగ్ జీతాలపై పిర్యాదు

డి.ఎం.ఈ వారం రోజులు పరిష్కారం చేస్తాం కార్మికులను సమ్మె వరకు పోనివ్వమని హామీ ఇచ్చారు

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 04:** కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి శానిటేషన్,పేషెంట్ కార్, సెక్యూరిటీ గార్డ్ కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు పెండింగ్ లో ఉన్నాయని వినతి పత్రం అందజేశారు. అనంతరం టియుసిసి జాతీయ కమిటీ సభ్యులు, హాస్పిటల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ వైద్య అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే కార్మికులకు సకాలంలో జీతాలు రావడం లేదని విమర్శించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 542 పడకలకు రావాల్సిన బిల్లు కేవలం 332 పడకలకు మాత్రమే బిల్లులు రావడం వల్ల కార్మికుల జీతాలు ఇవ్వలేకపోతున్నామని అధికారులు, కాంట్రాక్టర్ చెప్తున్నారు. కానీ గత 6 నెలలుగా సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యాహరిస్తున్నారని అన్నారు. సంక్రాంతి పండగకు కూడా కార్మికులు పస్తులు ఉన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి కిరాయి, కిరాణ సామాను, స్కూల్ ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కానీ అధికారులు మాత్రం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గత నెల రోజులగా ప్రభుత్వ వైద్యాధికారుల తో, ఏజిల్ సంస్థ యజమాన్యంతో, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పెండింగ్ జీతాల గురించి మాట్లాడితే కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ 542 పడకల గదులకు బిల్లు రావాలి. కానీ 332 పడకలకు మాత్రమే బిల్లు వచ్చింది అని సూపరింటెండెంట్ ఏజిల్ సంస్థ యజమాన్యం చెబుతుంది. 542 పడకల గదులకు బిల్లు వస్తేనే జీతాలు చెల్లిస్తామని ఏజిల్ సంస్థ యాజమాన్యం చెప్తున్నారు. దీని విషయంలో గత ఐదు నెలల క్రితం కార్మికులందరు పెద్ద ఎత్తున సమ్మె కూడా చేయడం జరిగింది. సమ్మె సందర్భంగా డీఎంఈ వాణి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తో జరిగిన చర్చలలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 542 పడకలకు ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ వచ్చినట్లుగా చెప్పడం జరిగింది. కానీ ఇప్పటి వరకు ఆర్థిక శాఖ నుంచి ఎలాంటి క్లియరెన్స్ తీసుకోలేదు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే కార్మికుల జీతాలు ప్రతిసారి పెండింగ్ లో ఉంటున్నాయి. ప్రభుత్వ వైద్య అధికారులు, కాంట్రాక్టు యాజమాన్యం కార్మికుల పట్ల నిర్లక్ష్యాన్ని వీడి 542 పడకలకు ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ తీసుకురావాలని డిమాండ్ చేశారు కార్మికులకు ప్రతి నెల 5 తేదీ లోపు కార్మికులకు జీతాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు

వినతి పత్రం ఇచ్చిన వారిలో యూనియన్ అధ్యక్షులు పి. అరుణ్, నాయకులు ఎస్. రాజు., ఏ. నరేష్, ఆర్. మల్లయ్య పాల్గొన్నారు.

## అరబ్ అడ్వకేట్ తో చర్చించిన అనిల్ ఈరవత్రి







**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 04:** మాజీ ఎమ్మెల్యే ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి యూఏఈ దేశం దుబాయి లోని ప్రముఖ లీగల్ కన్సల్టింగ్ సంస్థ 'మహ్మద్ సల్మాన్ అండ్ లీగల్ కన్సల్టెంట్స్' సంస్థను మంగళవారం సందర్శించారు. అరబ్ అడ్వకేట్ సాద్ మహ్మద్ అల్ మర్జూఖి, భారతీయ న్యాయవాదులు బిందు ఎస్ చెట్టూర్, అశ్విన్ చతుర్వేది లతో గల్ఫ్ కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయపరమైన అంశాలు వాటి పరిష్కారాల గురించి చర్చించారు. 2010 లో షార్జా లో 17 మంది భారతీయులను ఉరిశిక్ష నుంచి తప్పించడం లో బిందు కీలకంగా వ్యవహరించారు. అనిల్ వెంట నంగి దేవేందర్ రెడ్డి, మంద భీం రెడ్డి, సుతారి సత్యం, పబ్బ భూమేష్ తదితరులున్నారు.

## ఫిబ్రవరి 7 న చలో హైదరాబాద్ వేల గొంతుల లక్ష డప్పుల వాల్ పోస్టర్ కర పత్రాల ఆవిష్కరణ



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 04:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ మేడిపల్లి మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వేల గొంతుకలు లక్ష డప్పులు కార్యక్రమ గోడ పత్రికను కరపత్రాలను అధ్యక్షుడు దొనపాల శంకర్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు బంగారు దీపక్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఫిబ్రవరి 7 న ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్ష డప్పులు వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శనకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి జిల్లా ప్రతి మండలం ప్రతి గ్రామం నుండి ఊరికి ఒక బస్సు కుటుంబానికి డప్పు అనే నినాదంతో ప్రతి ఒక్కరూ లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ చేసుకునే సంపూర్ణ అధికారం రాష్ట్రాలకే ఉందంటూ ఇచ్చిన తీర్పు తో మాదిగ జాతి కుటుంబాలకు ఒక వెలుగు నిచ్చింది అని అనుకున్నాం కాని కొన్ని శక్తులు ఎస్సీ వర్గీకరణ కాకుండా అడ్డు కోవడం వలన తెలంగాణ రాష్ట్రం వెనుకడుగు వేసిందని మన దండోరా ఉద్యమం 30 సంవత్సరాల పోరాటంలో భాగంగా ఎస్సీ వర్గీకరణ అంతిమ దిశకు చేరుకోవడం వలన దానిని బలపరుచుకునే విధంగా ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ కార్యక్రమానికి భారీగా లక్షలాది మందితో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాచారం మాజీ సర్పంచ్ చిట్యాల సురేష్. మేడిపల్లి మాజీ ఉప సర్పంచ్ గోస్కే మధు మోతే రాజన్న రేవెల్లి గంగాధర్ అంతడుపుల విజయ్ కుమార్ మారంపల్లి హరిదాసు. బొల్లె గంగారం చిట్యాల శంకర్ ఈదుల ప్రణయ్ పాలెపు రమేష్ దోమల అనిల్ రాకేష్ బాపురపు అజయ్ మకిలి నారాయణ దొనిపాల శాంతయ్య దొనిపాల రాకేష్ ఆయా గ్రామాల సంఘం సభ్యులు యూత్ సభ్యులందరూ పాల్గొన్నారు

## గోదూర్ విడిసి ఆధ్వర్యంలో మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి కి సన్మానం

**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం మండల ప్రతినిధి ఫిబ్రవరి 04 :**గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందజేసే ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ కు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డిని ఎంపిక చేయడంతో మంగళవారం గోదూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డిని పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాల తో ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయిలో అందజేసే ప్రతిష్టాత్మక అవార్డు కు మెట్ పల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ హోదాలో నిరంజన్ రెడ్డి ఎంపిక కావడం గర్వంగా ఉందని అవార్డు ప్రదానోత్సవం దేశ రాజధానిలో రాష్ట్రపతి నోట మెట్ పల్లి పేరు వినబడుతుండడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో గోదూరు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడపల్లి వెంకటస్వామి, వైస్ చైర్మన్ తడిసిన ప్రవీణ్, కోశాధికారి రాధారపు రాజు, రైటర్ వల్ల కొండ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

